# ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల పట్ల నర్సుల నిర్లక్ష్యం

**-ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ రఘునందన్ రావు.**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో వీల్ చైర్ ఉన్న తీసుకురని సిబ్బంది వృద్ధుడిని ఎత్తుకొని తీసుకెళ్లిన బంధువులు, రోగుల పట్ల నర్సులు, డ్యూటీ సిస్టర్ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.బుధవారం నాడు ఆయన తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక పర్యటన చేశారు.శానిటేషన్, వాష్ రూమ్ లు పరిశీలించారు.ఆసుపత్రి సిబ్బంది డ్యూటీ నర్సులు, రోగుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నరాని తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది, మరియు సూపర్వైజర్ నాగభూషణం పని తీరుపై ఎంపీ ఆగ్రహిస్తూ నిర్లక్షం చేయకుండా వైద్యం, వసతులు కొరత లేకుండా చూడాలని సూచించారు.రోగుల బాగోగులు తెలుసుకున్నారు.అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు పరస్కరించుకుని ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోచయ్య,జానకిరామ్,బిజెపి రాష్ట్ర నాయకుడూ నత్తి మల్లేష్ ముదిరాజ్ కార్యకర్తలు సూపర్డెంట్ డాక్టర్ అమర్ సింగ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సింగూరు ప్రాజెక్టు వద్ద పర్యాటకుల వీరంగం

- కత్తులు కర్రలతో దాడులు
- సింగూర్ బిడ్జి పైన వీరంగం సృష్టించిన ముస్లిం మైనార్టీలు
- అంత మా ఇష్టం అడ్డం వస్తే అడ్డంగా నరికేస్తాం అంటూ కత్తులతో దాడి
- ఒ కె వర్గానికే కొమ్ముకాస్తున్న పోలీసులు
- దెబ్బలు తిన్నవారిపైననే కేసులు నమోదు చేసిన పోలీసులు
- పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన భజరంగ్ దళ్ నాయకులు





**(వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి)** పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ ప్రాజెక్టు ను చూడటానికి మంగళవారం నాడు హైదరాబాదు నుండి కుటుంబ సభ్యులతో సుమారు ఏడు కార్లా లో సుమారు 35 మంది ప్రాజెక్టును చూడడానికి వచ్చిన పర్యాటకులు సింగూర్ బిడ్జి పైన ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ ఏంజయ్ పలు రకాల నృత్యాలు డ్యాన్సులు చేస్తు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది అంతలోనే ఎమ్ ఆర్ ఎఫ్ కంపెనీకి చెందిన బస్సులు వెళ్తున్న సమయంలో కంపెనీ బస్సులకు దారి ఇవ్వకుండా ఏంజయ్ చేస్తుంటే పక్కకు జరగండి మేము వెళ్తాము అని కంపెనీ కి చెందిన బస్సు డ్రైవర్ సాయిరాం అడుగగా డ్రైవర్ పైన దుర్భుషలడుతూ దాడి చేశారు.అడ్డం వచ్చిన ఎమ్ ఆర్ ఎఫ్ ఉద్యోగి పైన దాడి చేయడంతో సింగూర్ వ్యక్తులకు తీవ్రంగా గాయపడ్డారు. ఆ విషయం తెలుసుకున్న సింగూర్ మిత్రులు ప్రజలు సంఘటన స్థలానికి వెళ్లి ఏందుకు కొట్టారు అని అడిగితే అడ్డం వస్తే అడ్డంగా నరికేస్తాం అంటూ కత్తులు తీసి మళ్ళీ దాడికి ప్రయతించడం తో ఎదురుదాడికి దిగిన సింగూర్ వాసులు. విషయం తెలుసుకున్న పుల్కల్ పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు దాడి చేసుకుంటున్న ఇరువురిని నచ్చజెప్పి గొడవను ఆపేశారు ఈ గొడవలో సింగూరు గ్రామ యువకులకు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి కొందరికి తలలు కూడా పగిలాయి దీంతో పుల్కల్ పోలీసులు రెండు వర్గాల వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేసి దాడి చేసిన ముస్లిం మైనార్టీల పై కేసులు నమోదు చేయకుండా వారి చేతిలో తీవ్ర గాయాలపాలైన సింగూరు గ్రామస్తులపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని సింగూరు గ్రామస్తులు అంటున్నారు అందరికీ న్యాయం చేయవలసిన పోలీసులే ఒక వర్గానికి కొమ్ము కాస్తూ మరొక వర్గంపై కేసులు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు విషయం తెలుసుకున్న బజరంగ్దళ్ నాయకులు బుధవారం నాడు పుల్కల్ పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బజరంగ్దళ్ రాష్ట్ర కో కన్వీనర్ సుభాష్ చందర్ హాజరై మాట్లాడుతూ తమ హిందువులపై ముస్లిం మైనార్టీలు దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు ఈ దాడులు పథకం ప్రకారమే జరిగాయని ఆయన అన్నారు తమ హిందువులపై దాడులు చేయడమే కాకుండా వారి చేతిలో గాయపడిన వారిపై పుల్కల్ పోలీసులు కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని వారు తీవ్రంగా మండిపడ్డారు తమ హిందువులపై నమోదు చేసిన కేసులను వెంటనే తొలగించాలన్నారు లేనియెడల బజరంగ్దళ్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ నాయకులు మనోహర్ గౌడ్ మంగలి ధన్ రాజ్ మంగలి మహేష్ బెస్త భరత్ దాసరి సాయిరాం మలిగిరి మల్లేశం వివిధ గ్రామాల భజరంగ్దళ్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలి



**తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి** తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా అందరిపై ఉండాలని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి పేర్కొన్నారు తూప్రాన్ లోని మహంకాళి దేవాలయంలో గత 27 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవపీతంగా నిర్వహిస్తున్నారు కమిషనర్ గణేష్ రెడ్డి దంపతులు అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భవాని మతలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు... మాల ధారణ వేసిన భక్తులు అమ్మవారి ఎదుట నృత్యాలు చేసి భక్తులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు కోటేశ్వరరావు ఆలయ పురోహితులు ఉదయ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారుద

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి లో ఎంపీ ఆకస్మిక తనిఖీలు**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**



రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.బుధవారం నాడు ఆయన తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక పర్యటన చేశారు.శానిటేషన్, వాష్ రూమ్ లు పరిశీలించారు.ఆసుపత్రి సూపర్వైజర్ పై తీరుపై ఎంపీ ఆగ్రహిస్తూ నిర్లక్షం చేయకుండా వసతులు కొరత లేకుం డా చూడాలని సూచించారు.రోగుల బాగోగులు తెలుసుకు న్నారు.అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు పరస్కరించుకుని ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోచయ్య, జానకిరామ్,బిజెపి రాష్ట్ర నాయకుడూ నత్తి మల్లేష్ ముదిరాజ్ ాార్యకర్తలుసూపర్డెంట్ అమర్సింగ్ఆసుపత్రిసిబ్బంది పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ లో తాజా హాలిడే ఫస్ట్ హెూటల్ ప్రారంభం.

**- రుచికరమైన, నాణ్యమైనా, సరసమైన ధరల తో మీకోసం యాజమాన్యం**

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప కాలనీలో తాజా హాలు డే ఫాస్ట్ హెూటల్ ఓపెనింగ్ ప్రారంభోత్సవానికి నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి హాజరయ్యారు.మరియు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, వాసుపతి రమేశ్ గౌడ్, రాము గౌడ్, నరహరి గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ నాగేందర్, నరేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజలకు




రుచికరమైన, నాణ్యమైన హల్పాహారం సరసమైన ధరల కే



అందిస్తుంది అని హెూటల్ యాజమాన్యం తెలిపింది.

# టీఎన్జీవో భవన్ బతుకమ్మ సంబరాలలో :టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి, వాస్తవ తెలంగాణ న్యూస్ :**హైదరాబాద్ నాంపల్లి టీఎన్జీవో భవన్ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి..టీఎన్జీవో మహిళా నాయకులు, మహిళా ఉద్యోగుల తో కలిసి బతుకమ్మ ఆడిన నిర్మలా జగ్గారెడ్డితెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల కు ప్రతీక బతుకమ్మ పండుగ , అందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని కోరుకుని గౌరమ్మ ను పూజించే పండుగ బతుకమ్మ అని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్, టీఎన్జీవో మహిళా నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# రాంపల్లి మారుతీ నాగర్ లో పలావ్ నాటుకోడి బిర్యానీ ప్రారంభం

## పాల్గొన్నా నాగారం బీజేపీ యువ నాయకులు రాహుల్ రెడ్డి

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాంపల్లి పరిధి మారుతి నాగర్ పలావ్ నాటుకోడి బిర్యానీ పెయింట్ ను నాగారం మున్సిపాలిటీ బీజేపీ యువ నాయకులు కౌకుట్ల రాహుల్ ప్రారంభించారు. మున్సిపాలిటీ ప్రజలకు మంచి రూచీకరమైన నాణ్యమైన బిర్యానీ అందించే లక్ష్యంగా, లాభపేక్షే కాకుండా వినియోగదారుల సంతృప్తి ముఖ్యం అని యాజమాన్యం తెలిపారు. యువత వ్యాపార అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, రాహుల్ రెడ్డి స్పష్టం చేశారు






# పటాన్చెరు కేంద్రంగా రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

- **అక్టోబర్ 16, 17, 18 తేదీలలో వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడలు**
- **మూడు రోజులపాటు పటాన్చెరులో క్రీడా సంబరాలు**
- **పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** మరో మారు రాష్ట్ర స్థాయి క్రీడలకు పటాన్చెరు కేంద్రంగా నిలవబోతోంది. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలను పటాన్చెరు కేంద్రంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలను నిర్వహించేందుకు పటాన్చెరు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా ఇందుకు సమ్మతించినట్లు ఆయన



తెలిపారు. అండర్ 17 బాలుర వాలీబాల్, అండర్ 14 బాలురు, బాలికల కబడ్డీ పోటీలను అక్టోబర్ 16, 17, 18 తేదీలలో పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 420 మంది క్రీడాకారులతో పాటు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది క్రీడలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. వీరందరికి మూడు రోజులపాటు భోజనం, వసతి, బహుమతులు సొంత నిధులతో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లను సైతం సొంత నిధులతో జాతీయస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్ర, జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

